ప్రేయసికోసం భార్యను చంపినవాడు ప్రేమికుడా? హంతకుడా?

అద్దేపల్లి సుచిత్రాదేవి కథ

# నిర్ణయం

"భార్యను కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన భర్త!"

హైదరాబాద్: వంటింట్లో ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకున్న భార్యను రక్షించబోయి తానే ఆ మంటల్లో బలైపోయిన ఓ యువకుని ఉదంతం తెలియ వచ్చింది. మురళీకృష్ణ అనే ఆ యువ ఆఫీసర్ అక్కడికక్కడే చనిపోగా శరీరమంతా కాలిన గాయాల్తో చావు బ్రతుకుల మధ్య వున్న అతని భార్య సుమతిని ఇరుగుపొరుగువారు హాస్పిటల్‌లో చేర్చారు" కాఫీ తాగుతూ యధాలాపంగా పేపర్లో ఆ వార్త చదివిన అశ్విని ఉలిక్కిపడి మళ్ళీ చూసింది. తాను పేర్లు పొరపాటున చదివిందేమోనని.

"మురళీ... తన మురళీ చనిపోయాడా?"

"భగవాన్? ఇదేం పరీక్ష??'

వణికిన చేతిలోంచి గ్లాసు జారిపోవడం కూడా గమనించలేదామె. కూర్చున్నది కూర్చున్నచోటే శిలాప్రతిమలా ఉండి పోయింది. ఎంతసేపలా కూర్చుందో సంధ్య వచ్చి భుజాలు కుదుపుతూ "ఆశా" అని పిలిచేసరికి తలెత్తి చూసింది.

"ఏం జరిగింది? ఎందుకేడుస్తున్నావు?"

ఏం చెప్పగలదు స్నేహితురాలికి. కళ్ళు తుడుచుకుని లేచి నిలుచుంది అశ్విని. "సంధ్యా నేను అర్జంటుగా ఊరు వెళ్ళిపోవాలి"

అర్థం కానట్టు చూసింది సంధ్య. "అదేమిటి ఆశా నెలరోజులు సెలవు




పెట్టానన్నావు. వచ్చి పదిరోజులు కూడా కాలేదు. అప్పుడే వెళ్ళిపోతానంటావేం. అసలు ఏమయింది నీకు? ఇంతసేపూ బాగానే వున్నావుగా!''

''ప్లీజ్ సంధ్యా నన్నిప్పుడేం అడగొద్దు. నీకు వివరంగా మళ్ళీ ఉత్తరం రాస్తాను. ఇప్పటికి నన్ను వెళ్ళనివ్వు''

అశ్విని తన సూట్ కేస్ సర్దేసు

కుంటుంటే ఇంకే వారించలేక పోయింది సంధ్య.

* * *

బస్‌లో కిటికీపక్క సీటు దొరికింది అశ్వనికి. ఆకాశం మేఘావృతమై వుండడంతో వాతావరణమంతా చల్లగా వుంది. రాబోయే వర్షాన్ని హర్షంతో చేతులు సాచి ఆహ్వానిస్తున్నట్టుగా చెట్లు తలలూపుతున్నాయి.

''మురళీ ఇక లేడా?!''

పదిరోజుల కిందట తను కొద్దిరోజులు తన స్నేహితురాలి దగ్గరకు వెళుతున్నానంటే అన్ని రోజులు నిన్ను చూడకుండా నేనెలా వుండను అన్న వ్యక్తి శాశ్వతంగా తనకు కనిపించని చోటుకు వెళ్ళిపోయాడా? అసలు... అసలు తనెలా భరించగలుగుతోంది ఈ నిజాన్ని. అతను లేడన్న క్షణానే తన ప్రాణాలు పోలేదేం.!?''

వెక్కిళ్ళపై జారుతున్న వెచ్చని కన్నీటిని కర్చీఫ్‌తో ఎంత తుడుస్తున్నా చెంపలపై తడి ఆరడంలేదు అశ్వనికి. కండక్టర్ పిలుపుతో ఈ లోకంలోకి వచ్చి హేండ్‌బేగ్ తీసి డబ్బులిచ్చి టిక్కెట్ కొన్నది. టిక్కెట్ బేగ్‌లో వేస్తుంటే అందులో కవర్‌లోంచి సగంవరకు బయటకు వచ్చివున్న ఉత్తరం కనిపించింది.

అప్రయత్నంగానే దాన్ని చేతుల్లోకి తీసుకుంది. అప్పటికే ఎన్నోసార్లు చదివిన ఉత్తరం. అందులోని సారాంశం మనసులో హత్తుకునిపోయి వున్న కళ్ళు మళ్లీ అక్షరాల వెంట పరుగెత్తసాగాయి.

''కుమారి అశ్వనిగారికి,

ఈ సుమతి ఎవరా అని కింద సంతకం చూసి ఆలోచిస్తున్నారుకదూ. నేను మీరు ప్రేమిస్తున్న మురళీకృష్ణగారి భార్యను. నీకు ప్రేమించేందుకు పెళ్ళికాని మగవాళ్లే దొరకలేదా. నా భర్తే కావలసి వచ్చేదా అని నిలదీసేందుకు నిందించేందుకు నేనీ ఉత్తరమిప్పుడు రాయడంలేదు. అశ్వనిగారు నేను మీ అంత చదువుకోకపోవచ్చు. మీ అంత అందంగానూ వుండకపోవచ్చు. కానీ నాకు ఓ మనసుంటుందని మీరు అంగీకరిస్తారు కదూ. నాకే ఆశ్యాసలు లేవు. నేను నా భర్త పిల్లలు అదే నా చిన్న ప్రపంచం. వారికి నా ప్రేమను పంచుతూ వారి ప్రేమను పొందుతూ జీవించ గలిగితే చాలనుకునేదాన్ని. అయితే మీ రాకతో నా భర్త నానుంచి దూరమయ్యాడు. పోనివ్వు నావల్ల దొరకని సుఖమూ శాంతి మీ దగ్గర లభిస్తున్నాయేమో నేనెందుకు అడ్డుపడాలి అనుకున్నానే కాని ఇది న్యాయమా? అని నేనేనాడూ ప్రశ్నించలేదు. కానీ ఆయన నన్ను విడాకులు కోరుతున్నారు. దీనికి మాత్రం నేను ఒప్పుకోలేకపోతున్నాను. ఆయన నుంచి నేను పొందాల్సిన అనురాగం నాకు కరువైందన్న బాధకన్నా నా పిల్లలు తండ్రి ప్రేమకు దూరమవుతారన్న దిగులే నన్ను కృంగదీస్తుంది.

మగవాడు స్త్రీ పొందుకై ఉబలాటపడితే స్త్రీ ఆ పురుషునితో బంధంకోసం ఆరాట పడుతుంది. నానుంచి విడాకులు తీసుకుని నీతో వివాహానికై నిర్ణాయన్ని తొందర చేస్తుండవచ్చు. నేను మీదారికి అడ్డురానని

చెప్తున్నప్పుడు ఇక విడాకులు ప్రసక్తేదేనికి? ఈ విషయం ఆయనకన్నా సాటి స్త్రీగా నీవే బాగా అర్థం చేసుకుంటావని అనుకుంటున్నాను. నేను నా పిల్లల కోసమే బతుకుతున్నదాన్ని. నా బాబు, పాప తండ్రినుంచి పొందాల్సిన ప్రేమను సంపూర్ణంగా పొందాలి. అందుకోసం మాత్రం నేను చివరివరకు పోరాడతాను. ఈ ఉత్తరం చూసైనా నీవు మా ఇద్దరి మధ్య విడాకులకై వత్తిడి తేవని ఆశిస్తాను.

ఇట్లు
సుమతి

ఉత్తరం చదవడం పూర్తయ్యేసరికి అశ్వనిలో ఆవేదన ఆవేశంగా మారింది.

"తాను ఆమె జీవితానందానికి అడ్డు నిలిచిందా? దానికి ముందు తానేం పోగొట్టుకుందో ఎవరూ అర్థం చేసుకోరేం!?"

కలల సుమాలను మాలచేసి హృదయాన్ని ఆసనం చేసి తన జీవితంలోకి ఆహ్వానించిన వ్యక్తికి ఇదివరకే పెళ్ళయిందని తెలిసినప్పుడు తనెలా విలవిలాడింది ఎవరికైనా తెలుస్తుందా? పెళ్ళయిన మగవాడిని కావాలని ఏ ఆడపిల్లా ప్రేమించదు. కానీ ప్రేమ పుట్టు పూర్వోత్తరాలు విచారించి ఏర్పడదు కదా ఎవరికైనా. మల్లెవిరసే క్షణాలను చెప్పమంటే ఎవరు చెప్పగలరు. ఎవరికోసం

ఈ తలుపులు తెరుచుకుంటాయో ఎవరు ఊహించగలరు? ఒక వ్యక్తి రూపాన్ని గుండె గుడిలో అపురూపంగా ప్రతిష్ఠించుకుని జీవితాన్ని హారతిగా అర్పించుకున్న తర్వాత ఇక మనకంటూ ఏం మిగులుతుందని వెనక్కి తీసుకునేందుకు. తనూ అలాగే మురళికి మనసిచ్చింది. అతనితో కలసి వెనక్కి తిరిగి రాలేనంత దూరంవెళ్ళిన



## లోహ ప్రపంచం

మనకు సహజసిద్ధంగా అనేక లోహాలు లభ్యమవు తున్నాయి. అయితే ధర్మాల విషయంలో రకరకాలుగా అవి ప్రవర్తిస్తూ వుంటాయి! మనకు అతి ఎక్కువగా లభ్యమయే లోహం అల్యూమినియం! తేవెటీగల మైనం కన్నా మెత్తగా ఉండే లోహం సీసియం. అత్యధిక ద్రవీభవన స్థానం ఉన్న లోహం టంగ్‌స్టన్ (3380 డిగ్రీల సెల్సియస్). అత్యల్ప ద్రవీభవన స్థానం (30 డిగ్రీల సెంటీగ్రేడ్ డిగ్రీలు) ఉన్న లోహం గాలియం! గది ఉష్ణోగత వద్ద ద్రవంగా ఉండేలోహం పాదరసమని మన కందరకూ తెలిసిన విషయమే కదా! అలాగే మనకు బాగా పరిచయమైన రాగి, వెండి, బంగారం, ఇనుము కూడా లోహాలే!

—జూపిటర్.

కుటుంబాన్ని ఏర్పరుచుకుని మిగిలిన జీవితమంతా ఆప్యాయతా అనురాగాల మధ్య తనవారితో గడపాలనుంది కానీ పెళ్ళి,పిల్లలు అన్నవి తనకు గగనకుసుమాలే అయ్యాయి.

గమ్యం చేరిన బస్సు కుదుపుతో గతంలోంచి బయటపడింది అశ్విని.

రిక్షాదిగి హాస్పిటల్లో సుమతి ఎక్కడున్నదీ విచారించి వెళ్లేసరికి సుమతి మృత్యువుతో పోరాడుతూ ఆఖరిక్షణాల్లో వుంది. ఆమె రాకకే ఎదురుచూస్తూ.

సుమతి మామూలుగా ఎలాగుండేదో చూడలేదుకాని ప్రస్తుతం ఒళ్ళు జలదరించేలా వుందామె రూపం కాలిన గాయాలతో.

"నేను అశ్వినిని" చేతులు జోడించింది అశ్విని.

"ఆఖరి క్షణంవరకూ మీ పేరే కలవరించి ప్రాణాలు వదిలిన నా భర్తని అంతగా ఆకట్టుకున్న మిమ్మల్ని ఒక్కసారైనా చూసి చనిపోవాలనుకున్నాను. సమతి ఆయాసపడుతోంది. మాటలను అతికష్టంమీద కూడదీసుకుంటూ

"నన్ను చంపైనాసరనే నా అడ్డు తొలగించుకుని నీకు దగ్గరగా రావాలనుకున్నారు. ఆయన అంటే నిన్నెంతగా కావాలనకున్నారో కదా. అందుకే అనవసరంగా నిన్ను వేధిస్తారనే మా మరణాల వెనుకనున్న నీ కథని పత్రికలకు, పోలీసులకు తెలియనివ్వలేదు నేను'?

అశ్విని కనులు పెద్దవయ్యాయి. నమ్మలేక విషయాన్ని వింటున్నట్టు

"ఏమిటి మీరుంటున్నది. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదా?"

'!కాదు. నేనెటూ విడాకులకి ఒప్పుకోవంలేదు. నా ఉత్తరంలో నువ్వూ ఆలోచన్లో పడినట్లున్నావు. మా జీవితాల్లోంచి నువ్వు తప్పుకోక మునుపే నన్ను శాశ్వతంగా వదిలించుకోవాలనుకున్నారు. వంటింట్లో గేస్‌లీక్‌చేసి ప్రమాదవశాత్తు జరిగినట్లు చిత్రీకరించి నన్ను చంపబోయారు. కానీ... కానీ చివరి క్షణాన మానవత్వం మేలుకొంది కాబోలు నన్ను రక్షించబోయారు. అయితే ఆ గందరగోళంలో ఆయనకి నిప్పంటుకుని ముందు తానే బలైపోయారు. నా పిల్లలు తండ్రి ప్రేమకు దూరం కాకూడదని నేనింతదూరం ప్రయాశపడ్డాను. కానీ వాళ్ళిప్పుడు తల్లినీ తండ్రిని కూడా పోగొట్టుకుని అనాధలై పోతున్నారు" సుమతి కన్నుల్లోంచి కన్నీరు కాలిన చెంపలపైకి జారుతోంది.

అశ్విని నిలబడేందుకు శక్తి లేనట్లు గోడకి చేరగిలబడిపోయింది.

ఇది నిజమా తనని పెళ్ళి చేసుకునేందుకని మురళి తన భార్యనే చంపబోయాడా? నావలనే ఇంత అనర్థం జరిగిందా? భగవాన్ నన్నెందుకు పుట్టించావు. నా ప్రోద్బలంతోనే మురళి ఇదంతా చేసాడని సుమతి ఒక్కమాట బయటకి చెప్పి వుంటే తన ప్రబతుకేమయ్యేది.?" అశ్విని మనసులో సుమతి మహోన్నతంగా ఎదిగి నిండిపోసాగింది. నీళ్ళు నిండిన కళ్ళకి ఆమె

అతను తనముందు కేవలం తన కోసం ఏమైనా చేస్తానంటుంటే తనలోని ఆడ మనసు పర్యవసానం ఏమిటి అని ఆలోచించలేదు. ప్రతి స్త్రీ ఎలాంటి ప్రేమకోసం తపిస్తుందో ఆ ప్రేమ తనను చేతులుచాచి ఆహ్వానిస్తుంటే కాదనడం తనవల్లకాక పోయింది. అందుకే అతను వివాహితుడని తెలిసిన తర్వాత కూడా అతని ప్రేమను తృణీకరించలేకపోయింది. అంతేకాదు. ఆ ప్రేమను ఇప్పటికీ తానొక్కటే పొందాలన్న స్వార్థమో తానతనితో వివాహాన్నికోరింది. దాని ఫలితమే ఈ ఉత్తరం.

ఈ ఉత్తరం తనలో ఎన్నో ఆలోచనలు రేపింది.

''సుమతి కోరినట్లు పెళ్ళి ప్రసక్తి లేకుండా అతనితో జీవితం గడపాలా? గడిపితే మాత్రమేం నీకతనే ప్రాణం. అతను నీ కోసం ప్రాణాలైనా ఇవ్వగలడు. అంతకన్నా ప్రేమైక హృదయాలు కోరుకునే దేముంది. పెళ్ళి ఒక్కటే ప్రేమకు సాఫల్యతా? పెళ్లి చేసుకున్నా ఎందరు అనురాగ బంధంతో జీవిస్తున్నారు.

''కానీ పెళ్ళి ప్రేమకు సాఫల్యత కాకపోయినా స్త్రీ పురుషుల మధ్య ప్రేమకు సామాజికమైన గుర్తింపు కూడా కావాలనుకుంటే మాత్రం పెళ్ళి ఒక్కటే పరిష్కారం. లేకపోతే అది ఎంత అమరప్రేమ అయినా అక్రమ సంబంధంగానే పరిగణిస్తారు. అని ఒకప్పుడు ఇలా తనలో అటూ ఇటూ తేల్చుకోలేని ఆలోచనలు. కొన్నిరోజులు సెలవుపెట్టి స్నేహితురాలి దగ్గర ప్రశాంతంగా ఆలోచించుకోవచ్చని ఇలా బయలుదేరి వచ్చింది. అయితే విధి ఎంత క్రూరంగా తన సమస్యకు పరిష్కారం ఇచ్చింది. మురళి తనకు సుమతికి కూడా దక్కకుండా సుదూర తీరాలకు వెళ్ళిపోయాడా. ఇప్పుడు సుమతికెలావుందో? పిల్లలేంకావాలి. అసలా ప్రమాదం ఇలా జరిగిందో. హు శాపగ్రస్తమైన జీవితంలా వుంది తనకి. పుట్టగానే తల్లిదండ్రులను పోగొట్టుకున్నందు వలన బాల్యమంతా ఏ అచ్చటా ముచ్చటా లేకుండానే గడిచిపోయింది. బంధువుల దయాదాక్షిణ్యాల్ల వల్లనే పెరిగి పెద్దదయింది. చదువుకుని ఓ ఉద్యోగాన్ని సంపాదించుకుని తన కాళ్ళపై తాను నిలబడగలిగిందీ నాటికి. ఇక ఓ మంచి వ్యక్తిని పెళ్ళాడి తనది అంటూ ఓ చిన్న



### గాడిద

''ఏవయ్యా ఈ తలుపు తెరచుకోవట్లేదు'' అన్నాడు యజమాని.

''చిత్తం. తమరే కదా గాడిదలు వస్తే తలుపు తెరచుకోకుండా ఉండేలా ఏర్పాటు చేయించమన్నారు'' చెప్పాడు నౌకరు.

—జి.వి.ఎస్.శేఖర్ (కాకినాడ).

తర్వాతగాని తెలియలేదు అప్పటికే అతనికి పెళ్ళయిందని, పిల్లలున్నారని.

ఆలస్యంగా తెలిసిన నిజం వొలికిపోయిన జీవనపాత్రలోని అమృతాన్ని తిరిగి నింపలేక పోయింది. ముందుగా అతనిచే తాళ్ళి కట్టించుకున్న భాగ్యానికి ఈ సమాజం ఆవిడ కిచ్చిన సానుభూతిని తన కివ్వలేక పోయింది. ఇవ్వదుకూడా! కనీసం అతను తనను మోసం చేసాడని కూడా ఎవ్వరు అనలేదు. తానే అతనికి వల వేసిందని వాళ్ళ కాపురంలో చిచ్చు పెట్టిందని అన్నారంతా. ఉద్యోగినిగా అతని ఆఫీసులో చేరి ఆఫీసరు, అందగాడు అయిన అతనికి తన హొయలు సాగసూ చూపి పాదాక్రాంతుడ్ని చేసుకుందనీ మగవాడిగా అతని తప్పేంలేదని ఆడదే కట్టుబాట్లతో ఉండాలని మనసిచ్చేందుకు అతని పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవద్దా అని కొందరు మందలిస్తే, మరికొందరు అసహ్యించుకున్నారు. లోకమంతా ఒక్కటై తానొక్కటి వేరై నిలిచిపోయింది. అప్పుడే తన స్వభావానికి విరుద్ధమైన పంతం? తనలో ప్రేమించాయి. చేయని తప్పుకి శిక్ష తానెందుకు అనుభవించాలి? వచ్చిన పేరు ఎలాగూ వచ్చింది. అందుకే తనను పెళ్ళి చేసుకోమని మురళిని వత్తిడి చేసింది. అతని భార్యకు విడాకులు ఇవ్వమని వేధించింది. తనకు బాగా తెలుసు మురళి తన ప్రేమ కోసం ఏమైనా చేయగలడు.

అతను రెండో పెళ్ళి చేసుకుంటే సుమతికి పిల్లలిద్దరికీ మరే ఆధారం లేదని తలుపటాయిస్తుంటే తనలో ఉక్రోషం మరీ ఎక్కువైంది.

"మరి నన్నేం చేయాలనుకుని నాకు దగ్గరయ్యావు. నీకు పెళ్ళయిందని నాకెందుకు తెలియనివ్వలేదు. అని తాను నిలదీసిననాడు అతనిచ్చిన జవాబు...

"ఆశా నిజమే నేను నిన్ను మోసమే చేసాను. కానీ నిజం చెప్పి నిన్ను దూరం చేసుకుంటే నేను బ్రతకలేననిపించింది. చదువు పూర్తి కాకమునుపే నా ఇష్టాఇష్టాల ప్రసక్తిలేకుండానే సుమతితో నా వివాహం జరిగిపోయింది. నా స్నేహితులందరికీ పెళ్ళి ప్రయత్నాలు జరుగుతుంటే నాకప్పటికి ఇద్దరు పిల్లలు కూడా పుట్టేసారు. పెళ్ళనేది జరిగింది కనుక ఆమెతో తనువు కలిసిందిగానీ మనసేనాడూ కలియలేదు. నా మనసు గెలుచుకోవాలన్న కోరిక సుమతిలోనూ నేనెన్నడూ చూడలేదు. నిర్లిప్తంగా యాంత్రికంగా సాగిపోతున్న నా జీవితంలోకి నీ పరిచయం ఎడారిలో ఒయాస్సిసులా అనిపించింది. యవ్వనంలో అడుగుపెట్టిన నాటినుంచి నా జీవన సహచారిణిగా కలలుకన్న స్త్రీది నీ రూపమే. నీ నడకే నీ నవ్వే. ఈ ప్రపంచంలో నాకంటూ ఎవరున్నా లేకున్నా ఎవరేమనుకున్నా నువ్వుంటే చాలనిపిస్తుంది నాకీనాడు. ఆశా నీకన్యాయం జరగడానికి నేనంగీకరించను. నిన్ను వంచించాలని నీకు దగ్గరకాలేదు. చెప్పు నీకోసం ఏమైనా చేస్తాను" చివరికి అతనిచేత ఆ విధంగా చెప్పించగలిగింది తను.

సమాజంలో పేరు పరపతి కలిగి ఒక ఆఫీసరుగా ఎంతో హుందాగా ప్రవర్తించే

రూపం మసక మసగ్గా కనిపిస్తుంది.

ఆమెకి శ్వాస తీసుకోడం కష్టం అవసాగింది. "నా పిల్లలు పిల్లలు" ఏదో చెప్పబోయింది. కాని మాట పైకి రావడంలేదు. అశ్విని వైపు చాస్తున్న చెయ్యి మధ్యలోనే ఆగిపోయింది. సుమతి తల పక్కకి వాలిపోయింది.

అంతవరకూ బయటవున్న పిల్లలు తల్లి ఇక లేదని తెలుసుకుని "అమ్మా" అంటూ సుమతి దగ్గరకు రాబోతుంటే వారిని వారించి తన చేతుల మధ్యకి తీసుకుంది అశ్విని.

"సుమతి మురళి ఈ ఇద్దరూ ఇక మీ పిల్లలు కారు. నా పిల్లలు. తెలిసో తెలియకో నా మూలంగా జరిగిన తప్పుకి ఫలితంగా ఈ పసివాళ్ళని అనాధల్ని కానివ్వను!"

పిల్లలిద్దర్నీ గుండెకి హత్తుకుంది ప్రేమగా!

*

